# గంగమ్మ శపథం

గోవిందరాజు శ్రీనివాసమూర్తి



ఒకరోజు సూర్యాస్తమయ సమయాన పైరుగాలి నిమిత్తం చేల గట్టుమీదికి వచ్చిన నాయుడు విలాసంగా మీసం దువ్వాడు. మత్తెక్కించే పైరుగాలి హోరుకి తట్టుకోలేక కళ్ళు అదోలా అయిపోయి, గడ్డిమోపు బుజాన వేసుకుని, ఓచేత్తో కొడవలి వయ్యారంగా తిప్పుకుంటూ, హోరుగాలికి చీర రెపరెప లాడిపోతూ, అతివయ్యారంగా గట్టంటే నడిచివస్తున్న గంగమ్మను ఇట్టే పసికట్టి, కళ్ళు మత్తెక్క, అట్టే రెక్క పుచ్చుకున్నాడు.

అనుకోకుండా జరిగిన ఈ సంఘటనకు గంగమ్మ ముందు నివ్వెరపడి, తర్వాత మండిపడి, నాయుడ్ని చంప ఛెళ్ళుమనిపించింది.

ఈ దృశ్యాన్ని ఎవరు ఎలా పసిగట్టారో గాని అంచిలమీద ఊరంతా పాకిపోయింది.

"నాయుడికి ఏం పొయ్యేకాలం," అంది మారెమ్మ పక్కింటి నాంచారమ్మతో.

"చంప ఛెళ్ళుమంటే బండారం బయట పడింది. గంగమ్మం తక్కువదా!" అంది నాంచారమ్మ.

ఇదిమచ్చుకి మాత్రం.

ఇలా ఊరంతా దుయ్యపట్టటంతో నాయుడికి పంతం వచ్చింది. చంప ఛెళ్ళుమనిపించిన చిన్నదాని పొగరణచందే నిద్రపోనని శపథం చేశాడు—ఇదికూడా తంతివార్తలా పాకింది ఊరిమీద.

"విన్నావురా, నాగిగా, ఆ నచ్చిబోడి మాటలు. పోయ్యకుతేదూ బారెడు మీసం. పళ్ళికిలిత్తూ మాకోపోతే ఆడిసంగతి కనుక్కోరాదూ," అన్నది గంగమ్మ తన ముద్దు కొడుకు నాగిరెడ్డితో.

"ఏందే, నన్ను చంపుతావ్. పొద్దుగూకి చేలగట్టుకెళ్తే అంటే ఎందుకులేవే! ఇంకోసయం. రెక్క పుచ్చుకోటంతో వదిలాడు... పోనైతేనా." అంటూ విసుక్కున్నాడు నాగిరెడ్డి.

"ఓరి వీర్రాజినయ్యా! నీతో చెప్ప
కోటమే పెనుమారిన పని. ఆ పచ్చి
కొడితేతప్ప మాదంతే నిద్రపోను,'
అని నాగు శపథం చేసింది.

చేసి ఊరుకో లేదు.

తిన్నగా అంకమ్మగుడిదగ్గ కెళ్ళింది.

"అమ్మతల్లీ, నీకు బోనం చేస్తాను. ఆ పిలాగ రనీచేందుకు మార్గం చెప్పు" అని సాష్టాంగ పడింది.

అంకమ్మ తన భక్తురాలి కోరిక విన్నదో లేదో కాని, విని నట్టేవన్నట్టు గంగమ్మకుతోంచి అంకమ్మ పాదాలదగ్గర ..ం కుంకుమబొట్టు కెత్తుకుని ఇంటిల ..చ్చింది.

"ఆ పచ్చికోడి నెత్తురు చూడకపోతే ..ను," అని మళ్ళీ శపథంచేసి ఇంటికి ..ళ్ళింది.

ఇది విన్నాడు నాయుడు.

"ఈ నాయుడంటే ఏటో అనుకుందిగా ..ల్ల — దొరబిడ్డ కాదు," అని మీసం మె..లి "అంకమ్మగారు గదా, పోలేరమ్మా, ముత్యాలమ్మా ఏకమైనా గంగమ్మ నాగరెడ్డి ..కి మీసం తీసేస్తా," అని సవాల్ ..రు.

ఊరు అట్టుడికినట్టు ఉడికిపోయింది.

"ఎందుకు నాయుడూ అపుగ్రదాంతో," ..న్నాడు నాయుడంటే గుండె దడబెట్టే ..రయ్య. . .

"పోనీ నిన్ను కాదం దనుకో — అంత ..కు ఇంత పంతాలా," అని మంచి ..రోయిన వీరయ్య నాయుడు కళ్ళెర్ర ..బట్టో భయపడి "నాని సంగతి తేల్చు ..ముడూ," అన్నాడు.

"అది తర్వాత మాట లే. నాగిగాడ్ని ..కి గొంతుపుతున్నది గంగమ్మ. ముందు అదే ..గతి తేల్చాలి," అన్నాడు నాయుడు ..ంచి పడుతూ.

"మధ్యలో ఆ తెందుకు," అనబోయిన ..య్య అది పైకి అనలేకపోయాడు. అంత ..ి ఆ సంభాషణ కట్టిపెట్టి తిన్నగా నాగి ..దగ్గర నడిచాడు.

"విన్నావుగా నాగిగా! నాయుడు నీ ..ద పగబట్టాడు," అన్నాడు.

నాగిరెడ్డి ఒక్కక్షణం అదిరిపడి "నే నెం ..గానని వీరయ్యమామా! నాయుడు నాకు ..య నాదా జేగా," అన్నాడు అమాయకంగా.

"అదే నే నడేది. మనజాగ్రత్త మనం ..సుకోటం మంచిది. గంగమ్మను మంచి ..ము," అంటూ వెళ్ళిపోయాడు.

గంగమ్మంటే వణ్ణు పుండింది రెడ్డికి.

"కట్టుకెళ్ళదే అంటేఇందికాదు,"
నాపకే పకే వస్తోయిమ్మం
గంగమ్మకుక్కలుడుకొంతాం.

"మూడు యాశపెంచి నచ్చితే కట్టుకోలి కుంటే," అని గంగమ్మ నిమ్మకోట్టంతో నాగిరెడ్డి కోయ కట్టేసింది.

గంగమ్మ మాటకు ఎదురుచెప్పలేకపోయాడు నాగిరెడ్డి.


నాగిరెడ్డి మాటకు ఎదురు చెప్పగలది గంగమ్మ.

నాయుడుమీద పగబట్టిన గంగమ్మ, నాగిరెడ్డిని నాయుడుమీదకు ఉసిగొల్పుతున్న మాట నిజమే.

కాని నాయుడి మీసం చూసి భయపడ్డాడు నాగిరెడ్డి! నాగిరెడ్డి మీసం చిన్నది! పగలతోనూ, పంతాలతోనూ అరక్షు గళ్ళు గడిచిపోయినై.

అరవై ఒకటో పగలు కృష్ణపక్షమి.

సముద్రంమీంచి చల్లటిగాలి తుఫ్రి కొట్టు అవల్ని గలగలలాడిస్తూ ఊరిమీద నెత్తిగా వీస్తున్నది. సంబడీపాలం ఇలి గెప్పటికి సంబరాల ఆకుకందల శ్రవణ తెరువుకట్టిన ఉత్సేకత్తిన ..టల కొరగింది. కుక్కతీపాల తెలుగులో ఎవ



# ★ గంగమ్మ శపథం ★

రికితో తెలియటం లేదు. ఉట్టికొట్టే సంబరం చూడవచ్చిన నాగిరెడ్డి మురిపెట్టు మొదట నించున్నారు. అతడికి అరవై బారల దూరంలో నుంచున్న పదిమంది ఆడంగుల్లోనూ ఆకోది గంగమ్మ. ఎర్రంచు అద్దకం ముల్లు చీరకట్టింది. రవిక జరీఅంచు పట్టు – మెళ్ళూన అర్ధరూపాయంత బొట్టు – గుడ్డి వెలుగులో కూడ మెరుస్తున్నది.

"గంగమ్మంటే కాచ్చాత్తూ మా ఊరి లచ్చే" అనుకుని తనలో తనే సన్నగా నవ్వు కున్నాడు నాగిరెడ్డి.

ఆ నవ్వును గ్రహించింది గంగమ్మ.

"వచ్చినోడు ఇకిలిత్తున్నాడు," అని లోలోనే అనుకుని మారు నవ్వింది.

ఆ నవ్వుతో రెడ్డి కళ్ళు గుర్రుపడిచి ఏంచేయాలో తోచక సిగ్గుపడిపోయాడు.

గుడ్డివెలుగులో జరుగుతూన్న ఈ చూపులూ, నవ్వులూ క్షణంలో అంతమైనై. ఒక్క పెట్టున రెండు పెట్రోమాక్సు లైట్ల తో పహా కేవీ ఒలకబోసూ నాయుడు వస్తున్నాడు. "అడుగో నాయుడంటే అడుగో వాడేయుం" న్నారు. నాయుడిపేరు ఏ తూణాన తలచినా తలచకపోయినా ముఖ్యంగా కృష్ణాష్టమికి ఉట్టికొట్టే సంబరం నాడు తాతయ్యల దగ్గర్నుంచి పసిపిల్లల దాకా నాయుడి నామం జపించి తీరాల్సిందే. ఎందుకంటే ఉట్టికొట్టటంలో నిట నాయుడొక్కడే! అయిదారు కృష్ణాష్టములు ఏకధాటిగా నాయుడే ఉట్టగొట్టాడు. వందలమంది హేమా హేమీల ప్రయత్నాలు వృధాకాగా అవలీలగా కొట్టగలిగింది నాయుడొక్కడే!

పెద్దాపురం సిల్కులాల్చీ తొడిగి, జరీ అంచు జామారులో ఉన్న నాయుడు ఘుమ ఘుమ లాడుతున్నాడు "అత్తెగ పులిమిండోస్," అన్నది గుంపులోంచి ఓ కంఠం.

"ఉట్టిపగిలితే నీళ్ళు కారతైగందా, చిలుకుచొక్కా ఎందుకు," అని ఎవరో అనబోతుంటే "ష్" అన్నది మరో కంఠం.

ఇవేమీ పట్టించుకోలేదు నాయుడు.

పెద్ద పెద అంగల్తో ముందుకొచ్చి ఉట్టిని ఓమారు తేరిపారచూసి సన్నగా నవ్వి ఎందుకో ఎవరికోసమో కలియ వెతుకుతున్నాడు.

"దొంగచూపులు," అనుకుంది గంగమ్మ ఆమూల ఓరగా నిలబడి ఓరకంటితో.

పెట్రోమాక్సు లైట్లు పైకి లేచాయి. ఫెళుమంది టెంకాయ. కళ్ళు తెలిచుని నాయుడి కళ్ళు ఇంకా ఎందుకో వెతుకుతూనే ఉన్నయ్. ఝల్లుమంటున్నది నాగిరెడ్డి మనసు భయంతో.

జనం తిండోప తిండాలుగా చేరి విరగబడి చూస్తున్నారు. ముందు చాకలిసుబ్బన్న ఉట్టికోసం ఎగిరాడు. అందలేదు. తిరిగాడు అసలు ఎగరలేకపోయాడు. జంగమయ్యకు జానెట్లో తప్పింది. ఇలా డజనుమంది ప్రయత్నించి సిగ్గుపడ్డారు.

"నాయుడోయ్, కొట్టెయ్," అన్నారు ఎవరో పెద్దగా.

ఇందుకోసమే ఎదురుచూస్తూన్న నాయుడు చేతికర్ర అవతలకు విసిరి మళ్ళీ ఓమారు ఉట్టికేసి చూశాడు. మూడ్ఫైబారలు వెనక్కి వెళ్ళాడు. జనం గుసగుస లెక్కువై మరీ గల్లంతుగా ఉంది. "తప్పుకోండెహే," అంటూ నాయుడు రివ్వున పరుగెత్తుకొచ్చి ఎగిరి చేయివిసిరాడు. "హో, హో" అన్నది గుంపు, కాని ఉట్టి అందలేదు. సిగ్గుపడ్డాడు నాయుడు.

"ఈమాటు నూత్తె; నా తడాఖా నూపిత్తా," అంటూ అక్కడే ఏడుబారల దూరంలో మెత్తగా నవ్వుతున్న గంగమ్మకేసి విటారుగా ఓచూపు చూసి, మళ్ళీ అవతలకు వెళ్ళాడు. ఈ పట్టూ అంతే అయింది ఉట్టి అందలేదు.

"మీసం దువ్వంగానే సరా," అని లోపలే అనుకుందామనుకున్న గంగమ్మ ఆ మాట పైకి అనేసింది.

ఇది విన్నాడు నాయుడు. ఉగ్రోమంతో మళ్ళీ లగెత్తి గంతేశాడు. కాని ఉట్టి అందలేదు

పెద్దగా నవ్వింది గంగమ్మ.

మురిపెంకంది నాగిరెడ్డికూడా నవ్వాడు.

గుంపులోంచి మెత్తగా అడుగులు వేసుకుంటూ గంగమ్మ నాగిరెడ్డిని సమీపించింది.

"ఇకిలిత్తూ కూకోపోతే నువ్వు కొట్టకూడదూ," అంది.

"నాకెడ కాతవుద్దే; నేను పొట్టి."

"తింటానికి తింటావు అడ్డెడు బియ్యం."

"తింటే ఎగరగలమా ఏంటి? పెగా ఆదురుసరుసలాడున్నాడు." అన్నాడు నాయుణ్ణి చూసి వాసెల్ పుల్లారెడ్డి

"పావు," అంటూ చిరాకుతో అవతల కెళ్ళింది గంగమ్మ.

పంతం వచ్చింది రెడ్డికి.

"కొట్టకట్టుకున్నాననుకుంది గావాల్ని," అంటూ "హూ" అని తలగుడ తీసి మొలకు చుట్టి ముందుకొచ్చి "నే ఉట్టికొడతా," అన్నాడు గుంపు గుండెలు అదిరేట్టు...

నిజంగానే అదిరిపడ్డది గుంపు. నాయుడుకి చావకొని పని ఈయనెవడికి చావు గుందా అన్నట్టు నవ్వింది.

'ఏడికాడు, ఎడక," అన్నాడు నాయుడు. కొందరు రెడ్డిని దువ్వి ముందుకు నెట్టారు.



పౌరుషం వచ్చింది రెడ్డికి. వలకైలా దల నుంచి అతివేగంగా దూసుకువచ్చి ఎగిరి ఉట్టి కేసి చెయ్యి విసిరి కొట్టాడు. ఫెళ్ళున ఉట్టి పగిలింది. బొటబొట పెరుగు కారింది.

"ఎంత వాడివిరోయ్—నాగిరోయ్," అని జనం హాహాకారాలు చేశారు. పది మంది పెళ్ళాల రెడ్డివి, సిగ్గుపడుతున్న రెడ్డి" వింటుండగా, అని మరీ సిగ్గుపడ్డాడు.

గంగమ్మ గర్వంగా ముసిముసిగా నవ్వింది. మరీ కుదించుకుపోయాడు నాగిరెడ్డి.

నాయుడి కన్ను కుట్టింది. కర్ర చేత పుచ్చుకుని "మోసం, పచ్చిమోసం," అని పొలికేక పెట్టాడు.

"ఉట్టి కిందకు దింపారు. లేకపోతే అది పగులుద్దా," అంటూ పిచ్చికేకలేస్తున్నాడు.

"నిజమే నాయుడూ, కిందకు లాగారు. నే కళ్ళారా చూశా," అన్నాడు వీరయ్య.

ఈ కేకలకు నాగిరెడ్డి గజగజలాడాడు. నాయుడికి కోపంవస్తే మనిషి కాడు "నాగిగాడి నెత్తురు చూడకపోతే చూస్కో," అంటున్న నాయుడిమాటలు కంపర మెత్తించాయి రెడ్డిని. తిన్నగా గంగమ్మదగ్గరకు నడిచి,

"నవ్వుతుంటే ఇన్నా? నీకేం చేశా. అడు నన్ను చంపుతానంటున్నాడు," అన్నాడు.

"చంపితేపావు. ఆ మాత్రం పౌరుషం లేకపోతే కోకకట్టుకో," అంది గంగమ్మ.

"అతిమానిరోపం దుతిమీద మూపితిన్నాడు అను. అసలు నీ మూలంగానే ఇదంతా," అంటూ విసుగుతో వెళ్ళిపోయాడు నాగిరెడ్డి.

ఈ సంఘటనతో గ్రామం రెండు తెగలయింది. ఒకటి నాయుడుపక్షం. రెండోది ఏ పక్షమూ కాదు. ఉట్టిని కిందకులాగి నాగిరెడ్డిచేత కొట్టించారంటుంది నాయుడు పక్షం. "న్యాయం మాట్లాడండయ్యా," అంటుంది రెండోపక్షం. అంతేకాని నాగిరెడ్డి పక్షాన ఎవరూ నిజంగా మెచ్చుకున్న పాపాన పోలేదు—ఒక గంగమ్మ తప్ప.

"నా తడాఖా చూపిస్తాను. నాగిగాణ్ణి ఒలిస్తాను," అని నాయుడు పదేపదే అంటున్నాడు కాని, నిజంగా రెడ్డిమీద అతనికి పగలేదు. ఉన్నదేదో గంగమ్మమీదనే. అది రెడ్డి అసరా చూసుకునే కాలు దువ్వుతున్నది అని నాయుడి ఘట్టి నమ్మకం.

"ఊరంతా కట్టుగా ఉండాలిగాని ఎందుకు నాయుడూ ఈ కక్షలు," అన్న వీరయ్య మాట పట్టించుకోలేదు నాయుడు.

"నాడు నీకేం అపకారంచేశాడు చెప్పు," అన్న గోవిందయ్యమాట అసలే వినిపించుకోలేదు.

"అదే తగతం చూడాల్సిందే"—పదేపదే ఇదేమాట.

ఆ మాట, రెడ్డికి భయంతోపాటు కోపం కూడా తెస్తున్నది.

"ఏంటి నన్నాని పోతుకుంటాడు! ఉట్టి కొట్టటం తప్పా? అదేం కారకాలేదు. నా హితవయింది. అంతేగాకే నారగతం మాటం దేనికి మద్దిని?" అన్నాడు గంగమ్మతో.

"నీకు తెలీదులేరా. ఎప్పుడో యాడో నా అంకమ్మ అతి మింగటం కాయం" అని తిప్పి చెప్పింది గంగమ్మ.

నాగిరెడ్డి అంతటితో ఊరుకున్నాడు. నాయుడు చిన్నన్నా కోరత్తిపాద తెరుకున్నాడు. నాలం కోజాలపాటు ఊరు చల్లబడింది. గంగమ్మ మాత్రం నాయుడి కొంటె చూపులు గమనిస్తూనే "మొండుండి మూపతంతగ" అనుకుంటూనే కాలం గడిపేస్తున్నది.

ఆ రోజు కమ్మ సంబరం. తెల్లారకముందే నిద్రలేచిన రెడ్డి మందుంపుల్ల నోట పెట్టుకుని తు. భుజంమీద వేసుకుని పంచాయితీబోర్డు వాకిట్లో కూచున్నాడు. ఎదురుగా చెరువునుంచి గంగమ్మ బిందెతో నీళ్ళు చేరవేసుకుంటున్నది. ఇంకా తెల్లవారలేదు. తూర్పున అప్పుడే ఎర్రటి రంగు పల్చగా విచ్చుకుంటున్నది. నాలుగు వాదెక్కా నాటే జనం ఉండని ఆ ప్రదేశం ఆ నిముషాన నిర్మానుష్యంగా ఉన్నది.

ఊరి బయటగా ఉన్న కాఫీ హోటల్లో వెంకటరెడ్డి మొదటివాయ ఇడ్డీ తీయంగానే నాలుగు ఇడ్డీ కారప్పొడితో కమ్మగా సేవించి మీసం మెలేస్తూ కర్రను గిరగిరా తిప్పుకుంటూ రోడ్డంట వస్తున్న నాయుడు కళ్ళబడింది నీళ్ళబిందె మోస్తున్న గంగమ్మ. పాకలో ఓ మూలగా ఉన్నాడుగనక నాగిరెడ్డి కనబడడు.

నాయుడి మనసు పరిపరివిధాలపోయింది. అప్పటికే తిన్న వేడిఇడ్డీ మాంచిహుషారు కలిగిస్తున్నది. "ఆ క్షణాన ఎవరూ లేరు కదా—గంగమ్మను లొంగదీస్తే—అంతగా కేకేసి పారిపోతే—తనమీద పాడీలు చెప్పినా ఈ కథ పొలల తిరబడి నడుస్తుంది కనక "నాకు తెలీదు—ఉత్తిది," అని






"కోడిపందెము"

# ★ గంగమ్మ శపథం ★

చెబితే?—ఇలా ఊహించుకుంటున్న నాయుడు గంగమ్మను సమీపించాడు.

అప్పటికి మూడు బిందెలు ఇంటికి చేరవేసి ఆరుమాట్లు నాగిరెడ్డి నవ్వులకు జవాబుగా నవ్విన గంగమ్మ, నాలుగో బిందె నడ్డిమీదకెత్తి ఏడోమాటు రెడ్డి నవ్వు గ్రహించి జవాబుగా నవ్వబోతున్న సమయంలో ఎదురుగా ఉన్న ఆరున్నర అడుగుల నాయుడూ జబ్రున ఆమె రెక్క పుచ్చుకుని జబ్రున దగరకు లాక్కున్నాడు "నామీద కోపమెందుకు గంగమ్మా," అంటూ మెత్తటి ఊసులాడబోతున్నాడు.

తక్కున, ఊహించని ఈ పరిస్థితికి తట్టుకోలేకపోయింది గంగమ్మ.

"నాయనోయ్—నాయుడు నన్నట్టుకుంటున్నాడోయ్," అంటూ పెద్ద దద్దరిల్లి కేకపెట్టి చేతిలో ఉన్న బిందె ఎత్తి అపర అంకమ్మలా తిప్పి నాయుడి నడినెత్తిన బాదింది. ఇది ముందే ఊహించుకున్నాడేమో, తల చిల్లడ్డంతే పనయినా నవ్వుతూనే ఉన్నాడు నాయుడు. బిందెలోని చిటుకారి ఒళ్ళంతా తడిపి మరీ ఉత్తేక్కించింది నాయుణ్ని. మళ్ళీ గంగమ్మ రెక్క పుచ్చుకోబోతున్నాడు.

ఒక్క క్షణంలో జరిగిపోయిన ఈ దృశ్యానికి నివ్వెరపడ్డాడు మూలగా సావిట్లో కూచున్న నాగిరెడ్డి నోటో పందుంపుల్ల దానంతట అదే జారిపడింది. రెండోమాటు నాయుడు గంగమ్మ రెక్క పుచ్చుకుంటున్న వైనం చూసిన రెడ్డి కళ్ళు బైరు తొలగిపోయినై. కోపంతో వణికిపోయాడు. వ్రుడ బాణంలా లేచాడు. రివ్వున అక్కడకు దూసుకు వచ్చి ఊరు మారుమోగేటు తొడగొట్టాడు:

"ఇయ్యాల నువ్వో నేనో తేలిపోవాలి; రా." అంటూ.

కండపోయేట్లు తొడలు అయిదారుమాట్లు బాది నాయుడిజుట్టు పుచ్చుకున్నాడు. నాయుడూ ఊరుకోలేక తలపడ్డాడు. దీంతోటి కిక్కెత్తింది రెడ్డికి. వెయ్యేనుగుల బలం వచ్చినట్టయింది. నాయుణ్ని వంచిపెట్టి మోకాలితో అతడి ముఖంమీద ఫెడీమని తన్నాడు. నాయుడిముఖం ఆ దెబ్బతో చీకుకుపోయి బొటబొట రక్తం కారుతున్నది. దెబ్బమీద దెబ్బ—ఆరుమాట్లు. నాయుడివళ్ళు హూనం అయింది. లేచే ఓపిక లేదు

"బాబోయ్ నాగిగాడు చంపుతున్నాడోయ్," అని కేకలు.

ఇదంతా గమనిస్తున్న గంగమ్మ మితిలేని సంతోషంతో నాయుడిదగ్గరకు పరుగెత్తి అతడిరక్తం చేత నంటించుకుని అంకమ్మ ఆలయంవద్దకు ఒక్క గంతేసింది.

"నా పంతం తీరింది నాయమ్మా. మొక్కు ఆడి రగతం తెచ్చా," అంటూ ఆ రక్తాన్ని అంకమ్మ ముఖంమీద ఇంత పెట్టి తనింత మెత్తుకుని సాష్టాంగపడి, "నా వోడు నాగిగాడు, ఆడ్నే నా వోడిగా సెయ్ నాయమ్మా," అని నేలమీద ముఖం బాదుకుని, ఇవతల కొచ్చేసరికి అంకమ్మే స్వయంగా వచ్చినట్టయింది. అప్పటికి బారెడుపొద్దూ ఎక్కింది. జనం విరగబడి చూస్తున్నారు ఆమెను. "ఏంది గంగమ్మా, ఏమైంది?" అంటే మాట్లాడదు.

నిముషాలమీద ఊరంతా పాకిపోయింది జరిగినవిషయం.

"రెడ్డంటే ఏమో అనుకున్నాం," అని ముక్కున వేలేసుకున్నది గ్రామం.

మర్నాటినుంచీ నాగిరెడ్డి మొనగాడయ్యాడు మీసం మెలెయ్యటం నేర్చుకుంటున్నాడు.

ఓ రోజు సాయంత్రం చేలగట్టంట, హుషారుగా పాడుకుంటూ వస్తున్న నాగిరెడ్డి హోరుగాలిలో విలాసంగా కొడవలి ఊపుకుంటూ వయ్యారంగా నడిచివస్తున్న గంగమ్మను "ఏయ్, ఆగు," అంటూ జబరదస్తీగా జబ్బ పుచ్చుకున్నాడు.

గంగమ్మ నోరెత్తితే ఒట్టు. ★




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామాంజనేయ బ్రదర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.



RATNAM'S 'N' OIL

సేవించిన పూర్ణ సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0. ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,
మలకపేట బిల్డింగ్స్, ఆజంపురా మార్కెట్ వద్ద—హైద్రాబాదు 2



డిస్మెంసాల్
కుసుమ బహిష్టునొప్పులకు
అద్భుతముగా పనిచేయును
వివరములకు — AGENTS
R.K. BROTHERS
4/27 RAJAHMUNDRY